మాకొద్దా అంబులెన్స్‌లు?

- మొదట కేటాయించి తర్వాత వేరే మండలానికి తరలించడమేంటి?
- మాకు వైద్య సౌకర్యాలు వద్దా?
- సర్కారుపై పెద్దవంగర మండల వాసుల ఆగ్రహం

పెద్దవంగర, డిసెంబర్ 22 : 'మేం మనుషులం కాదా?.. మాకొద్దా అంబులెన్స్‌లు.. మాకు వైద్య సౌకర్యాలు అవసరం లేదా?.. మా మండలానికి కేటాయించిన 108 అంబులెన్స్‌ను వేరే మండ లానికి ఇవ్వడమేంటి' అని పెద్దవంగర మండలవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వివరాలిలా ఉన్నాయి.. జిల్లాలో బయ్యారం, దంతాలపల్లి, గంగారం, గూడూరు, నర్సింహులపేట, పెద్దవంగర, ఇనుగుర్తి మండలాలకు మొదట అంబులెన్స్‌లను కేటాయించి మరిపెడ మండలంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ప్రభుత్వ విప్ జాటోత్ రామచంద్రునాయక్ చేతుల మీదుగా ఇటీవల ప్రారంభించారు. పెద్దవంగరకు కేటాయించిన 108 అంబులెన్స్‌ను సీరోలుకు, ఇనుగుర్తికి కేటాయించిన అంబులెన్స్‌ను హనుమకొండ జిల్లా నడికూడ మండలానికి మళ్లించడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి స్పందించి, మండలానికి అంబులెన్స్ కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. దీనిపై జిల్లా ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ ఎగ్జిక్యూటివ్(ఈఎంఈ)ని వివరణ కోరగా ప్రభుత్వం జిల్లాకు మొదటగా ఏడు అంబులెన్స్ వాహనాలతో ఒక లిస్టును మండలాలకు కేటాయిస్తూ పంపించిందని, మళ్లీ వెనక్కి పంపమని ఆదేశాలు ఇచ్చిందన్నారు. వాటిని ప్రజాపాలనలో ప్రారంభించిన మరల రెండో లిస్టు అధికారులు పంపించారని తెలిపారు. మొదటి లిస్టులో పెద్దవంగర, ఇనుగుర్తి మండలాలకు కేటాయించింది వాస్తవమే.. కా, రెండోసారి లిస్టులో వేరే మండలాలకు కేటాయించారని, తమ ప్రమేయం ఏమీ లేదని ప్రభుత్వ ఆదేశాల మేరకు చేశామని తెలిపారు.

మరిపెడలో నూతనంగా మండలాలకు కేటాయించిన అంబులెన్స్‌లను ప్రారంభిస్తున్న మంత్రి శ్రీనివాస్‌రెడ్డి, ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్ (ఫైల్), (ఇన్‌సెట్‌లో) పెద్దవంగరకు మొదట కేటాయించిన అంబులెన్స్

గణితంపై పట్టు సాధించాలి

కేసముద్రం, డిసెంబర్ 22 : విద్యార్థులు గణితంపై పట్టు సాధించాలని శ్రీవివేకవర్ధిని హైస్కూల్ కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ అన్నారు. శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని ఆదివారం పాఠశాలలో గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రామానుజన్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చిర్ర నరేశ్, ఉపాధ్యాయుడు సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

నేడు కిసాన్ మేళా

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 22 : మండలంలోని మల్యాల కృషి విజ్ఞాన కేంద్రంలో సోమవారం కిసాన్ మేళా, వ్యవసాయ సాంకేతిక ప్రదర్శన నిర్వహించనున్నట్లు కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ మాలతి ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

'పెట్టుబడిదారులకు కేంద్రప్రభుత్వం ఊడిగం'

తొర్రూరు, డిసెంబర్22 : దేశంలో పెట్టుబడిదారులకు కేంద్ర ప్రభుత్వం ఊడిగం చేస్తున్నదని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి అశోక్ అన్నారు. న్యూడెమోక్రసీ యతేంద్ర కుమార్ వర్గానికి చెందిన పలువురు నాయకుల ముక్కుమ్మడి రాజీనామా చేసి ఆదివారం పెద్దా చంద్రన్న వర్గంలో చేరారు. వారికి అశోక్ కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాలక ప్రభుత్వాలు సామ్రాజ్యవాదుల కోసం పనిచేస్తూ, దేశాన్ని తాకట్టు పెడుతున్నాయన్నారు. రైతులు గిట్టుబాటు ధర లేక, నిరుద్యోగం, పేదరికం పెరుగుతుంటే అదానీ, అంబానీకి మోదీ పాదసేవ చేస్తున్నాడని ఆరోపించారు. పార్టీలో చేరిన వారిలో ఆలకుంట్ల సాయిలు, జాటోత్ భిక్షపతి, ఆలకుంట్ల దుర్గక్క, ఆసోద్ యాకూబ్, గజ్జి ఈరన్న, గుగులోత్ మైబు, గుగులోత్ హనుమ, వల్లపు సాయి, బొంతు దేవరాజు, రాము ఉన్నారు. కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్కే బాబు, నాయకులు భాస్కర్, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర కన్వీనర్ బత్తుల పాపయ్య పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో పోస్ట్‌మాస్టర్ మృతి

అబ్బాస్‌అలీ(ఫైల్)

నెల్లికుదురు, డిసెంబర్ 22 : విద్యుదాఘాతానికి గురై పోస్ట్ మాస్టర్ మృతిచెందిన ఘటన ఆదివారం నెల్లికుదురు మండలం రాజులకొత్తపల్లిలో జరిగింది. మృతుడి భార్య మహ్మద్ యాకూబీ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన పోస్ట్‌మాస్టర్ మహ్మద్ అబ్బాస్ అలీ తన ఇంటి రేకులు సరిచేస్తుండగా విద్యుత్ తీగలు రేకులకు తగిలి కరెంట్ సరఫరా అయింది. దీంతో అబ్బాస్ అలీ షాక్ గురై మృతిచెందాడు. యాకూబీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏస్సై రమేశ్‌బాబు తెలిపారు. కాగా, అబ్బాస్ అలీ మృతితో గ్రామంలో విషాదం నెలకొంది.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOTS FOR SALE

★80% బ్యాంకు లోన్‌తో వరంగల్ హైవే ఆనుకొని గేటెడ్ కమ్యూనిటీ DTCP అప్రూవ్డ్ ప్లాట్స్, కంప్లీట్ CC రోడ్స్, ఎల్రక్టిసిటీ, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వాటర్ ట్యాంక్‌తో. సంప్ర: 8109994456.
NT-326623

EDUCATION

★రెగ్యులర్ & డిస్టెన్స్: డిగ్రీ, PG, B.Tech, ఫార్మసీ, GNM, నర్సింగ్, B.Ed, B.P.Ed, MBA. Dr. J S అకాడమి (ISO 9001 : 2015 సర్టిఫైడ్). ఫోన్: 8866977112
NT-337306

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

దివ్యాంగ క్రైస్తవుడికి సరుకులు అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి

ఘనంగా బంజార మినీ క్రిస్మస్ వేడుకలు

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 22 : పట్టణ శివారు శనిగపురం చర్చిలో ఆదివారం బంజార మినీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా క్రైస్తవులు బీసీ కాలనీ నుంచి శనిగపురం చర్చి వరకు ర్యాలీ నిర్వహించి, ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం పేద, దివ్యాంగ క్రైస్తవులకు దుస్తులు, వస్తు సామగ్రిని అందజేశారు. చర్చి వద్ద అన్నదానం చేశారు. వరంగల్ క్యాథలిక్ చర్చి పీఠాపతి ఉడుముల బాల, ఫాదర్ రోనాల్డ్, జోసఫ్, సైమన్, పాల్‌రాజ్, జోసీ పాల్గొన్నారు.

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎస్సై సతీశ్, డాక్టర్ పరికిపండ్ల అశోక్

ఆత్మహత్యల నివారణ సామాజిక బాధ్యత

కురవి, డిసెంబర్ 22 : ఆత్మహత్యల నివారణ సామాజిక బాధ్యత అని, జీవితం జీవించడానికేనని, ఆత్మహత్యలకు పాల్పడవద్దని కురవి ఎస్సై గంధ్రాతి సతీశ్, ఆత్మహత్యల నివారణ కమిటీ చైర్మన్ డాక్టర్ పరికిపండ్ల అశోక్ అన్నారు. కురవి పోలీసు స్టేషన్‌లో ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన అవగాహన కార్యక్రమంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆత్మహత్య ప్రయత్నం చేసుకునే వ్యక్తుల్లో మానసిక ధైర్యాన్ని నింపాలన్నారు. కష్టాల్లో ఉన్న వ్యక్తికి భరోసానివ్వాలన్నారు. ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ పదేళ్లుగా ఆత్మహత్యల నివారణకు కృషి చేస్తూ ఇప్పటి వరకు 28 మందిని కాపాడడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మచ్చ వీరన్న, గడిల వినోద్, బాదావత్ వీరన్న, అనితా రాణి, జానీమియా, హరిబాబు, ఆడెపు భద్రయ్య పాల్గొన్నారు.

కురవి లాడ్జీల్లో ఆకస్మిక తనిఖీ

లాడ్జిలో రిజిస్టర్ తనిఖీ చేస్తున్న ఎస్సై సతీశ్

కురవి, డిసెంబర్ 22 : కురవి ఆలయం పరిసరాల్లోని ప్రైవేట్ లాడ్జిల్లో ఎస్సై గంధ్రాతి సతీశ్ ఆధ్వర్యంలో ఆదివారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా లాడ్జిల్లోని రిజిస్టర్లను తనిఖీ చేశారు. సీసీ కెమెరాలపై ఆరా తీశారు. రూమ్‌లలో అద్దెకు తీసుకున్న వారి పూర్తి వివరాలు, ఆధార్ నమోదు చేయాలని ఎస్సై సూచించారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మైనర్లకు ఎట్టి పరిస్థితుల్లో గదులు అద్దెకు ఇవ్వొద్దని ఆదేశించారు. కురవి ఆలయ పవిత్రతను కాపాడాలని సూచించారు. తనిఖీల్లో సిబ్బంది వెంకటయ్య, జూనీమియా, రమేశ్, హరిబాబు, వీరస్వామి, అనిత, శ్రీవాణి పాల్గొన్నారు.

తొర్రూరు : తహసీల్దార్ కార్యాలయంలో వెంకటస్వామి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రెవెన్యూ సిబ్బంది

గడ్డం వెంకటస్వామికి నివాళి

మహబూబాబాద్ రూరల్/తొర్రూరు, డిసెంబర్ 22 : మాజీ కేంద్ర మంత్రి, మాజీ పార్లమెంట్ సభ్యుడు గడ్డం వెంకటస్వామి(కాక) వర్ధంతిని జిల్లాలో ఆదివారం నిర్వహించారు. కలెక్టర్ ప్రధాన సమావేశ మందిరంలో మాజీ ఎంపీ వెంకటస్వామి చిత్రపటానికి అదనపు కలెక్టర్లు వీరబ్రహ్మచారి, లెనిన్ వత్సల్ టొప్పో పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే, తొర్రూరు తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్(ఇన్‌చార్జి తహసీల్దార్) ఉప్పల నరసయ్య ఆధ్వర్యంలో గడ్డం వెంకటస్వామి వర్ధంతి నిర్వహించారు. కాక చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. రికార్డ్ అసిస్టెంట్ సందీప్, ఆఫీస్ సబార్డినేట్ దూగుంట శ్రీనివాసరావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

రైలులో నుంచి పడి గుర్తుతెలియని వ్యక్తి మృతి

నెక్కొండ, డిసెంబర్ 22: నెక్కొండ-ఎల్గూరు రైల్వేస్టేషన్ల మధ్య రైలులో నుంచి పడి గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. రైల్వే పోలీసుల కథనం ప్రకారం.. సుమారు 30 నుంచి 35 ఏళ్ల వయస్సు ఉన్న గుర్తుతెలియని వ్యక్తి ఆదివారం ఉదయం 10.45 గంటలకు నెక్కొండ-ఎల్గూరు రైల్వేస్టేషన్ల మధ్య కి.మీ నంబర్ 400/6-8 డౌన్‌లైన్‌లో రైలులో నుంచి డౌన్‌లైన్ ట్రాక్ పక్కనున్న మోరీలో పడడంతో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. అతడు బ్లూ కలర్ టీషర్ట్ ధరించి, 5.6 ఫీట్ల ఎత్తు ఉన్నాడు. మృతుడి వద్ద ఎలాంటి ఆధారాలు లేవు. శవాన్ని వరంగల్ ఎంజీఎం దవాఖాన మార్చురీలో భద్రపరిచారు. వివరాలు తెలిసిన వారు 8712658590, 8712658585 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

పోలింగ్ కేంద్రాల్లో వసతులు కల్పించాలి

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 22 : షెడ్యూల్ ప్రకారం ఎన్నికల విధులు నిర్వర్తిస్తూ పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎలక్టోరల్ అబ్జర్వర్ బాలమాయదేవి అన్నారు. ఆదివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్‌తో కలిసి స్పెషల్ సమ్మరిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎలక్షన్ సూచనల మేరకు క్షేత్రస్థాయిలో షెడ్యూల్డ్ ప్రకారం ఎన్నికల విధులు నిర్వర్తించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఫామ్ 6, 7, 8లను వెంటనే పరిష్కరించాలన్నారు. దివ్యాంగ ఓటర్లను గుర్తించాలని, షెడ్యూల్ ప్రకారం అన్ని రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించాలని, వారి సలహాలు, సూచనలు ఎన్నికల కమిషన్‌కు పంపించాలన్నారు. ఏపిక్ కార్డులను ప్రింట్ చేసి అందించాలన్నారు. ఓటర్ అవగాహన పైన స్వీప్ ఆక్టివిటీ, స్టార్ క్యాంపెయిన్, అన్ని విద్యా సంస్థల్లో కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఓటరు నమోదు, ఓటు హక్కు పై అవగాహన చైతన్య కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యం ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వీరబ్రహ్మచారి, లెనిన్ వత్సల్ టొప్పో, ఆర్డీవో కృష్ణవేణి, నోడల్ అధికారులు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

అధికారులతో సమీక్షిస్తున్న ఎలక్టోరల్ అబ్జర్వర్ బాలమాయదేవి

కాలనీల్లో సమస్యల పరిష్కారానికి కృషి

ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 22 : మానుకోట మున్సిపాలిటీ పరిధిలోని కాలనీల్లో సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు అన్నారు. ఆదివారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. శివారు కాలనీల్లో అంతర్గత రోడ్లు, సైడ్ డ్రైనేజీ, విద్యుత్, తాగునీరు వంటి సమస్యలు ఉన్నాయన్నారు. వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయినట్లు చెప్పారు. తన ఎమ్మెల్సీ నిధుల నుంచి దంతాలపల్లి మండలం బీరిశెట్టిగూడెంలో సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.5 లక్షలు, పట్టణంలోని జర్నలిస్ట్ కాలనీలో విద్యుత్ సదుపాయాలకు రూ.9లక్షలు, జయశంకర్ కాలనీ కరెంట్ పునరుద్ధరణకు రూ.9.58లక్షలు, అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.5లక్షలు, యాదవనగర్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.5లక్షలు కేటాయించినట్లు వివరించారు. అనంతరం ఎమ్మెల్సీ రవీందర్ రావును కాలనీవాసులు, జర్నలిస్టులు సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ మార్నేని వెంకన్న, కాలనీ వాసులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రవీందర్‌రావు

సమగ్ర శిక్ష ఉద్యోగులకు న్యాయం చేయాలి

మహబూబాబాద్ రూరల్/నెల్లికుదురు, డిసెంబర్ 22 : సమగ్ర శిక్షా ఉద్యోగులకు ప్రభుత్వం వెంటనే న్యాయం చేయాలని పీఆర్టీయూ తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షుడు గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎమ్మార్వో సెంటర్లో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షకు సంఘీభావం తెలియజేసి ఆయన మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వెంటనే సమగ్ర శిక్షా ఉద్యోగులను పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా ఆ హామీ నెరవేరలేదన్నారు. విద్యా వ్యవస్థలో సమగ్ర శిక్షా ఉద్యోగుల పాత్ర కీలకమని, వెంటనే సీఎం రేవంత్‌రెడ్డి వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో ఖాదర్, భాస్కర్ రావు, ప్రభాకర్, అనిల్, రాజశ్రీ, నవీన్, ఉదయ్, రమేశ్, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లు, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే, దీక్ష శిబిరానికి మండల టీపీటీఎఫ్ నెల్లికుదురు మండల అధ్యక్షుడు వై యాకయ్య వెళ్లి సమగ్ర శిక్షా ఉద్యోగులకు సంఘీభావం తెలిపారు. సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చేసి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. అనంతరం ఎస్ఎస్ఏ ఉద్యోగులకు మద్దతుగా ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సంగం శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు జే రాజు, కే భిక్షపతి, జయప్రకాశ్, సత్యనారాయణ, ఎస్ఎస్ఏ ఉద్యోగులు ఎం.సుధాకర్, జే కవిత, భాస్కర్, కవిత పాల్గొన్నారు.

మహబూబాబాద్ రూరల్ : సమగ్ర శిక్షా ఉద్యోగులకు సంఘీభావం తెలుపుతున్న హర్షవర్ధన్‌రెడ్డి

గార్లలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

గార్ల, డిసెంబర్ 22 : ఆమరణ నిరహార దీక్ష చేస్తున్న రైతు జగజిత్ సింగ్ దలేవాల్ ఆరోగ్య పరిస్థితి క్షీణించిందని, ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరిగినా కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు భిక్షపతి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని సంఘాలు రైతుల పోరాటాలకు మద్దతు ఇవ్వాలన్నారు. మోదీ ప్రభుత్వంలో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గౌని ఐలయ్య, ఉపాధ్యక్షుడు జడ సత్య నారాయణ, కార్యవర్గ సభ్యుడు మురళీ కృష్ణ, దేవేందర్, సాంబయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

గార్లలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

అమిత్‌షా వెంటనే రాజీనామా చేయాలి

డోర్నకల్, డిసెంబర్ 22 : అంబేద్కర్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంవరించుకుని, తన పదవికి రాజీనామా చేయాలని అంబేద్కర్ అభిమాన సేవా సంఘం అధ్యక్షుడు కొమ్ము ప్రసాద్ డిమాండ్ చేశారు. ఆదివారం వెన్నారంలో అంబేద్కర్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్‌ను అవమానించిన అమిత్ షాను పదవి నుంచి తొలిగించాలన్నారు. కార్యక్రమంలో బోయినపల్లి దేవేందర్, బోయినపల్లి వెంకన్న, బత్తిని ఉపేందర్, తోడేటి చిన్న వెంకన్న, పొన్నం శ్రీనివాస్, రేఖ నరసింహారావు, కొండే సతీశ్ పాల్గొన్నారు.

అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

కురవి(సీరోలు) : కేంద్ర మంత్రి అమిత్‌షాపై అట్రాసిటీ కేసు నమోదు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అంబేద్కర్ వాదులు తగరం నాగన్న, వెంకన్న, మందడి కమలాకర్ డిమాండ్ చేశారు. అంబేద్కర్‌ను అవమానించిన అమిత్‌షాపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ అంబేద్కర్ చిత్రపటాలతో సీరోలు మండల కేంద్రంలో భారీ నిరసన చేపట్టారు. అమిత్‌షా దేశ ప్రజలకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని, లేకపోతే పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. తగరం వెంకన్న, కమలాకర్, రాజేశ్, లింగన్న, సహదేవ, శ్రీకాంత్, మహేశ్, సైదులు, తిరమలేశ్, వినయ్, మహేశ్, రంజిత్, రవికుమార్ పాల్గొన్నారు.

కురవి : సీరోలులో అంబేద్కర్ చిత్రపటాలను పట్టుకుని నిరసన తెలుపుతున్న అంబేద్కర్ వాదులు

డోర్నకల్ : వెన్నారం గ్రామంలో నిరసన తెలుపుతున్న అంబేద్కర్ అభిమాన సంఘం నాయకులు

యోగాసనాలు వేస్తున్న క్రీడాకారులు

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

ఎస్‌జీఎఫ్ 68వ రాష్ట్రస్థాయి యోగా పోటీలు

నెల్లికుదురు, డిసెంబర్ 22 : యోగాతో సంపూర్ణ ఆరోగ్యం, మానసిక ఉల్లాసం ఉంటుందని ఎస్‌జీఎఫ్ రాష్ట్ర పరిశీలకులు తోట సురేశ్, చెడుపల్లి ఐలయ్య అన్నారు. మండల కేంద్రం నెల్లికుదురు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం 68వ రాష్ట్రస్థాయి యోగా పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 19 ఏళ్ల విభాగంలో పోటీలకు ఉమ్మడి 10 జిల్లాల నుంచి 140 మంది క్రీడాకారులకు పాల్గొన్నట్లు తెలిపారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు కొప్పుల శంకర్, ప్రవీణ్, సునీత తదితరులు పాల్గొన్నారు.

ఆశీర్వదిస్తున్న మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

బాలుడికి రెడ్యా నాయక్ ఆశీర్వాదం

చిన్నగూడూరు (మరిపెడ), డిసెంబర్22 : మరిపెడ మున్సిపల్ పరిధిలోని ఆర్లగడ్డతండాకు చెందిన దారావత్ నరేశ్-కవితల నూతన గృహప్రవేశం, వారి కుమారుడి పంచకట్టు వేడుకలు ఆదివారం జరిగాయి. డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ హాజరై బాలుడిని ఆశీర్వదించారు. కార్యక్రమంలో నాయకులు వెంకన్న, రాంబాబు, ఆయూబ్‌పాషా, బాలాజీ, గణేశ్, పరశురాములు, శ్రీను, సోమన్న, బద్రి, రాము పాల్గొన్నారు.

పేదలకు సరుకులు అందజేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

మానవతా దృక్పథంతో పేదలకు సాయం

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 22 : అనాథలు, ఆపదలో ఉన్న వారికి మానవతా దృక్పథంతోనే సాయం చేస్తున్నట్లు చేగువేరా భూపతి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు గద్దల చందు అన్నారు. ఆదివారం మండలంలోని లక్ష్మీపురం(బీ) గ్రామంలో దివ్యాంగులు, వృద్ధులు వెంకటమ్మ, రాజేశ్వరి, బుజ్జిలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. గ్రామంలో ఆర్థిక ఇబ్బందులతో పాఠశాలలకు వెళ్లని విద్యార్థుల సమాచారం అందిస్తే వారి చదువులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో చారి హరీశ్, అజయ్, రవి తేజ తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న సైదులు

ఎస్సారెస్పీ కెనాల్ గండిని పూడ్చాలి

నెల్లికుదురు, డిసెంబర్ 22 : ఇనుగుర్తి మండలంలోని మర్రికుంట తండా పరిధిలో ఎస్సారెస్పీ కెనాల్‌కు పడిన గండిని వెంటనే పూడ్చాలని సీపీఎం నెల్లికుదురు మండల కార్యదర్శి ఇసంపెల్లి సైదులు డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఎస్సారెస్పీ కెనాల్ నీటితో నెల్లికుదురు మండలంలో వేల ఎకరాల వ్యవసాయ భూమిని రైతులు సాగుచేస్తారని తెలిపారు. గండి ఏర్పడడంతో మండలంలోని మదనతుర్తి, మునిగలవీడు, పంతులు తండాలకు నీరు అందని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికైనా కెనాల్ గండిని పూడ్చి, కాల్వలోని చెత్తాచెదారం తొలగించాలని డిమాండ్ చేశారు. రైతు సంఘం మండల కార్యదర్శి భూక్యా భిక్షపతి, నర్సయ్య, యాకయ్య పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఉప్పలయ్య

భవన నిర్మాణ కార్మికులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

చిన్నగూడూరు(మరిపెడ), డిసెంబర్ 22 : భవన నిర్మాణ కార్మికులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని బీసీ డబ్ల్యూఎఫ్-సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కొండ ఉప్పలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని ఆనెపురం, ఇటుకలపాటుతండా, ఎలమంచలితండా గ్రామాలను సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సందర్శించారు. కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉప్పలయ్య మాట్లాడుతూ లేబర్‌కార్డు కోసం దరఖాస్తు చేసుకుని నెలలు కావొస్తున్నా అధికారులు కార్డులు మంజూరు చేయడం లేదని ఆరోపించారు. కార్యక్రమంలో నాయకులు రంజాన్, వెంకన్న, యాకయ్య, మక్బుల్‌ఖాన్, వీరన్న, ఉపేందర్, శశిరేఖ పాల్గొన్నారు.

మహాదండోరాను విజయవంతం చేయాలి

మాట్లాడుతున్న వెంకన్న

చిన్నగూడూరు(మరిపెడ) డిసెంబర్ 22 : హైదరాబాద్‌లో ఈ నెల 27న జరిగే మాదిగల మహా దండోరాను విజయవంతం చే